# కామెడీ కథల పోటీలో సెకండ్ ప్రైజ్ (రూ.3000) పొందిన కథ

## అచలపతి విచిత్రకోతి

''అచలపతి ఉన్నాడ్రా? ఓ స హో కావాలి'' అంటూ ప్రవేశించాడు మా రాఘవ.

నాకిదే ఒళ్ళు మండుతుంది. ా దగ్గరకి వచ్చిన ప్రతివాడూ అడిగే మొదటి ప్రశ్న ఇదే! మీరు కూడా నాలాగ ఓ వే అంటే అన్నిటా సాయపడే అసిస్టెంటును ఏర్పరు చుకుందామంటే మాత్రం అచ తిలాంటి తెలివైన వాడిని పెట్టుకోకండి. అందరూ అతని చాటున్నానే తిరిగి మిమ్మ ) నిర్లక్ష్యం చేస్తారు. మీరూ తెలివితేటలు గలవాళ్లే నని నిరూపించుకోడానికి చాలా వస్థలు పడాల్సి వస్తుంది.

మద్రాసులో అలాటి అవస్థలు పడి, డి హోలి డేయింగ్‌కని ఢిల్లీ వస్తే ఇక్కడా ఇదే త ). పోనీ అడిగినవాడు అచలపతి ఫ్రెండా? కాదు నా క్లాస్ మేట్. ఢిల్లీలో ఉద్యోగం వెలగబెడుత )వాడు. మరి ఏమిటీ దురన్యాయం? అదే అడిగ .

''ఇది కాస్త కాంప్లికేటెడ్ వ్యవహారం లేరా అనంతం... నీదసలే మట్టి బుర్ర. ఓవర్ వర్క్ చేస్తే హేంగైపో తుంది'' అంటూనే నేను ఎర్రగా చూడటం చూసి, ''సర్లేలేరా. నీకు తొమ్మిదో క్లాసు క్విజ్‌లో ఫస్ట్‌ప్రైజ్ వచ్చిందని నాకు గుర్తుందిలే. కానీ అదెలా వచ్చిందో నీకు గుర్తుందా?'' అంటూనే అచలపతిని వెతకబో యాడు.

ఈమధ్య నా తెలివితేటల మీద అను మానం వచ్చిన వారందరికీ ఆ క్విజ్ ప్రైజు రించి చెబుతున్నానని వీడికెవరో... మా క్లా మేట్లే అయుంటారు లెండి, చెప్పే వుంటారు. యూస్ లేస్ ఫెలోస్. లోకంలో అన్ని విషయాలు గా నా గురించే మాట్లాడవలసిన పనేముంది ళ్ళకు. 'అదెలా వచ్చిందో గుర్తుందా?' అన్న రాఘ డైలా గువల్ల నా అంత తెలివైన పాఠకులకు అన ానం వచ్చేసి వుంటుంది. పప్పులో నలుపు ందని (దాల్ మే కుఛ్ కాలాకు తెలుగు రూపం ఢిల్లీకి వచ్చిన వారం రోజుల్లో ఈ మాట సార్లు విన్నాను. ముందులో కందిపప్పు మాడిం యాన నుకునేవాణ్ని. తర్వాత అర్థం తెలిసాక, తె భా షను సుసంపన్నం చేయడానికి హిందీని ాడా వాడుకోవాలని నిశ్చయించుకున్నాను). ఆ మా నించే పాఠకులకు కన్ఫెస్ చేసి నా హృదయ ారం తగ్గించుకుంటున్నాను. ఆరోజు నేను క్వి నెగ్గ డంలో రాఘవగాడి పాత్ర కాస్త వుంది. అం వెన కాల నిలబడి సైగలు చేసి ఆన్సర్లు చెప్పడంల్ కానీ మీరో విషయం గుర్తించాలి- సైగలు అర్థం ుకో వడంలో నేను అసమాన ప్రతిభ ప్రదర్శి ించడం బట్టే నాకు ప్రైజు దక్కిందని. కానీ రాఘ ు ఆ ఇంగితం లేదు. తనమాట కాదన్నప్పుడల్లా ఆ విషయం అందరికీ చెప్పేస్తానని బ్లాక్‌మెయిల్ చేస్తాడు.

అచలపతిని పిల్చుకొచ్చి, నా ఎదురుగానే వాడి గాథంతా చెప్పాడు. ఢిల్లీలో ప్రస్తుతం వింతమనిషి కనబడుతున్నాడనే వార్తలు మావాడూ విన్నాడు. ఆ మనిషి కనబడటం లేదుగాని, అతను కనబడ్డా డని చెప్పేవాళ్లు మాత్రం చాలామంది కనబ డ్డారు... టీవీలో. మా రాఘవకు ఉబలాటం పుట్టింది, తను మాత్రం టీవీలో ఎందుకు కనబడ కూడదని. తక్షణం టీవీ వాళ్లకు ఫోన్ చేసి చెప్పాట్ట, నాకూ నిన్నరాత్రి మా ఇంటి డాబా మీద ఆ సదరు మనిషి కనబడ్డాడని. తీరా పిలిచేశాక వీడికి భయం పట్టుకుంది, వాళ్ళొచ్చి ఆ వింత మనిషి ఎలా వున్నాడని అడిగితే ఏం చెప్పాలని. అందుకే పరిగెత్తుకు వచ్చాడు. అంతా విని అచల పతి మెత్తగా దగ్గాడు. అంటే ముఖ్‌మల్ గుడ్డలో ఓ పంచ్ ఇవ్వబోతున్నాడన్నమాట.

''సర్, ఇటువంటి విషయాల్లో నా అభిప్రా యాలు మీ అభిప్రాయాలకంటే భిన్నంగా వుండ డానికి ఎక్కువ అవకాశం వుంది. ఎందుకంటే ప్రచార ప్రీతి ఒక అంశం. ప్రజలను తప్పుదోవ పట్టించడం మరొక అంశం. అసలే మూఢప్రజలు లెక్కకు మిక్కిలిగా ఉన్న ఈ దేశంలో వారిని గంద రగోళ పరచడం ఎంతవరకు సమంజసమో ఎవరికి వారే ఆలోచించి...''

రాఘవ నాకేసి దీనంగా చూశాడు- ఏమిటి భాషణం? ఏమిటి దీనర్థం? అన్నట్టు. నేను వి యగర్వంతో నవ్వాను. అచలపతిని తెలుగులోకి అనువదించాను. ''దానర్థం ఇటువంటి పనుల అచలపతి సిద్ధాంతాలకు విరుద్ధం. విరుద్ధమైనా నేను చెప్తే కాదనడు కానీ, నేను చెప్పను. ఆ చెప్ప దేదో నీకే చెబుతాను- సలహా!'' వాడు అదోలా శాడు. వాచీకేసి చూసుకున్నాడు. వేరెవరి దగ్గరికి వెళ్లడానికి టైము లేదని గొణుక్కున్నాడు.

''సరే, నువ్వే చెప్పు. ఏం చెప్తావో, చూద్దాం'' అన్నాడు దీనంగా. అంటూనే ఇంకోమాట చేర్చాడు- ''దీంట్లో నేను సైగలు చేసి చెప్పను. నీ స్వంత తెలివితేటలే ఉపయోగించాలి మరి!'' అన్నాడు. (ఈ ఆశ్చర్యార్థకం నేను పెట్టింది కాదు, వాడే! రాస్కెల్!)

ప్రజలకు మంచి చేద్దామన్న సదు ద్దేశ్యం గట్టిగా వుంటే ఇటువంటి విసుర్లు మనమేం చేయలేవు. ''చూడు రాఘవా, నాకు విషయం సమగ్రంగా అర్థమ యింది. ఆ ఆకారం గురించి నువ్వు ఎంత వింతగా చెబితే నీకంత పబ్లిసిటీ వస్తుందన్న సంగతి నాకు తెలుసు. నా ఐడియా ఫలించి బిబిసి వాళ్లు కూడా వచ్చి నిన్ను ఇంటర్వ్యూ తీసుకుంటే, నువ్వు కృతజ్ఞతాభావంతో నా ఫొటో మీ ఇంట్లో పెట్టుకుందామనుకుంటే మాత్రం ఇక్క డకు ఫొటోగ్రాఫరుని తీసుకురావద్దు. నిన్ననే క్షవరం చేయించుకున్నాను. కావాలంటే మద్రాసు వెళ్లి మంచి ఫొటో పంపిం...''


''ముందు ఐడియా ఏడు'' అన్నాడు రాఘవ పళ్లసందుల్లోంచి.

''చూడు, నీ దగ్గర ఉన్న ఆప్షన్స్ ఏమిటో చూద్దాం. నువ్వు ఆ వింత మనిషి రాక్షసుడు అన వచ్చు. కానీ నిన్ను భోంచేయకుండా వట్టినోటితో ఎందుకు వెళ్లిపోయాడని అడిగితే సమాధానం చెప్పడం కష్టం. ఇ.టి. అనవచ్చు కానీ, గ్రహాంతర వాసుల గురించి మరీ ప్రశ్నలు అడిగితే కష్టం. ఎన్ని సైఫీ సినిమాలు చూసినా ఊహించడం కష్టం. శుభ్రంగా ఓ విచిత్రకోతిని చూసానని చెప్పు. ముందే బ్లేడుతో ఒళ్లు గీసుకుని కూచున్నావుగా. కోతి గీరిందంటే నమ్ముతారు... ఆగాగు, జస్ట్ కోతి అంటే గ్లేమరు ఉండదు. అది ఆంజనేయుడి అవతారం అని చెప్పేయ్. బోల్డంత పబ్లిసిటీ''

''నమ్ముతార్రా? ఆంజనేయుడికి ఇలా రావా ల్సిన పనేముందంటే?'' రాఘవ గొంతులో ఆనం దంతోబాటు అనుమానం.

''ఆ మాటకొస్తే ఆమధ్య వినాయ కుడికి దాహం వేసిందనేనా బోల్డు పాలు తాగాడు. తర్వాత ఎవరైనా ఆయనకి కూ ౖడింకేనా ఇప్పించారా? వేలం వెర్రిలో పడ్డ ఁ ం ఇలా అడగ్రరా''

''అప్పుడు కూడా పనిలో పనిగా చాల ంది దేవుళ్ల బొమ్మలకు పాలు పట్టించారు స ఒక చెప్పులు కుట్టేవాడు తన ఇనపదిమ్మకు ాడా పాలుపట్టి చూపించాడు. అయినా జనం ుపతి బొమ్మవెంటే పడ్డారు'' సమాచారం అంది ాడు అచలపతి.



''ఎవరు తాగినా, తాగకపోయినా విష్ణుమూర్తి బొమ్మ మాత్రం తాగి వుండదు. పాల సముద్రంలో పడుకుని, పడుకుని ఆ వాసన వెగటు పుట్టి వుంటుంది. అసలు నేనే విష్ణుమూ యితే మకాం మార్చేసి వుండేవాణ్ణి. పెర ం సముద్రంలో స్నానం చేసి వచ్చిన భక్తుడెః నా అలాగే వచ్చేస్తాడనుకో. ఆ పాలన్నీ పెరుగ ం కూచుని...''

''నాయనా, అనంతశయనం... ఆ ు పెట్టి నంత మాత్రాన నువ్వు విష్ణుమూర్తి కావ ానీ, నే పోతున్నా. రేపొచ్చి థాంక్స్ చెబుతాను ' అని పరుగు తీశాడు రాఘవుడు.

రేపు అన్నవాడు మాట నిలబెట్టుక ాలా... లేదే! అవాళ సాయంత్రమే దిగడ్డాడు. వస నే నాకు అక్షింతలు వేశాడు. వాణ్ని సరిగ్గా ౖటెయి చేయలే దుట. గొడవేమిటన్నాను. రిపోర్టరులు పు చెప్పి నదంతా విని, ''అంతా బాగానే వుందిగా , ఆంజ నేయుడు సగం గీరి, ఆ తర్వాత గీరడం ందుకు మానేశాడు?'' అన్నారట. వీడు ఏం చెప్పాలో తోచక, ''ఆంజనేయ దండకం చదివాను. దాంతో వుబ్బిపి పోయి ఆశీర్వదించి వెళ్లిపోయాడు'' అన్నాట్ట. దండకం చదివి వినిపించుకుని, ''ఇది తెలుగులో ఉందికదా, ఆంజనేయుడికి తెలుగు వచ్చా?'' అని ఆరా తీసేట్ట ఒకడు.

''తెలుగువాడేననాల్సింది. ఆంజనేయుడిది దండకారణ్య ప్రాంతం తెలుసా. అసలు మన ప్రాంతంలో సవరలు గోచీ పొడుగ్గా పెడతారు కాబట్టి, వాళ్లనే కోతులుగా పొరబడి వాల్మీకి అలా రాసేసేడని ఓ వాదం వుంది విన్నావా? హనుమం తుడు అసలు, సిసలు తెలుగువాడు కాబట్టే తనకే లాభమూ లేకపోయినా, లంకకెళ్లి తోక కాల్చుకుని, అక్కడంతా తగ లేసి వచ్చాడంటారు తెలుసా?'' అన్నాను నేను విసురుగా.

''అచలపతి నీ దగ్గర చేరిన తర్వాత నీకు చాలా విషయాలు తెలిసా యిరా'' అన్నాడు రాఘవ కళ్లు విప్పార్చి చూస్తూ.

ఒంటిమంటను కళ్లలోకి వ్యాపిం చకుండా చూసుకుంటూ, ''ఏడి శావులే, ప్రతివాడూ ఇదేమాట. ఎందుకొచ్చిన గోల హనుమాన్ చాలీసా అని చెప్పలేకపో యావా?'' అన్నాను విసుగ్గా.

''అది మనకు రాదుగా. చిన్నప్పటినుంచీ అలవాటు పడ్డది కాబట్టి దండకం అనేశాను...'' అని రాఘవ చెబుతూండగానే అచలపతి అడ్డుప డ్డాడు. ''సర్, హనువంతుడికి హనుమాన్ చాలీసా మాత్రం తెలుసన్న నమ్మకం ఏమిటి?''

''చూడు అచలపతీ, నీ గ్రే సెల్స్ వెలిసిపోయా యని అనుమానం వస్తోంది. ఆమధ్య హిమాలయ గుహల్లో హనుమంతుడి ఫొటో అని పంచిపెట్ట లేదూ. దాంట్లో హనుమంతుడు ఏం చదువుతు

ఎమ్బీఎస్ ప్రసాద్

న్నాడు? తాళపత్రమా? కాదే! బైండు చే రామ చరితమానస్! హనుమాన్ చాలీసా దాంత నే అను కుంటాను...''

''మీ అకడమిక్ డిస్కషన్ కాస్త ఆపరా బాబ్బూ, నేను చెప్పేది కాస్త విను. నువ్వు రాత్రి ఆంజనేయుడి అవతారంలా మా డాబా దకు రావాలి'' అని తీర్మానించేశాడు రాఘవ. కళ్లు తిరుగుతూండగానే వాడు చెప్పాల్సింది చె శాడు. ఆ జర్నలిస్టు హేతువాద సంఘం వాళ్లను ంటబె ట్టుకు వస్తాడట రేపు. వీడు దండకం చద ఆంజ నేయుడిని మెప్పించి రప్పించాలట. మువల్ల నేను విచిత్రకోతి వేషంలో వచ్చి, హను ంతుడి అవతారం అని చెప్పి వాళ్లేదైనా తెలుగులో డిగితే సమాధానం చెప్పాలట. లోకల్‌గా ఎవర్నైనా క్లర్లను పిలవవచ్చు గానీ వాళ్లకు తెలుగు రాదు పైగా రాఘవా, నేనూ ఒక్కళ్ల రహస్యాలు ఒకర బాగా కాపాడుకోగలంట. చివరిమాట నా క్వి ప్రైజు గురించని మీరీపాటికి పసిగట్టేసి వుంటార అచల పతి అడ్డుపడబోయేడు కానీ, స్కూ పేట్స్ మధ్య నా పరువు పోకుండా కాపాడు వానికి ఈపాటి త్యాగం తప్పదని చెప్పాను.

కానీ ఎంత త్యాగానికైనా కొన్ని ప లుం టాయ్. తోక మాత్రం పెట్టుకోనని, టుం, మెళ్లో పతకాలు, గదలు ఇవన్నీ మనకి రవని చెప్పేను. రాఘవ ఏమనుకోలేదు. నువ్వు చెప్పిన ఫొటోలో హనుమంతుడు కూడా ఇవన్నీ ట్టుకో లేదుగా. అవి నమ్మినవాళ్లు ఇవి నవు ండా వుంటారా?'' అన్నాడు చులాగ్గా.

''ఒరే, నా చేతికి ఆ హిందీ పుస్తకం ఇచ్చి చదవ మంటే మాత్రం కుద రదు, అసలే మన హిందీ చాలా వీక్...'' అని నేను చెప్తూండగానే, ''వెధవ మాడెస్టీ, నువ్వూనూ. హిందీ ఒకటేనేట్రా వీక్... నాకు తెలుసులే కానీ, నీకు పుస్తకం ఎవరూ ఇవ్వరు లేరా. నువ్వు పధి టల కళ్లా నచ్చేసి డాబా మీద వాటర్ కో దాక్కో... నీళ్లు తీయించేస్తాలే... వా పద కొండు గంటలకు వచ్చాక నేను దండకం చ వడం మొదలుపెట్టాక నువ్వు ఆ ట్యాంక్ మీద త్యక్ష మవు. వాళ్లేమైనా అడిగితే అక్కణ్నుంచే స గాధా నాలు చెప్పు. హిందీ రాకపోతే ఇంగ్ లో చెప్పేయి. తెలుగులో చెబితే ఇంకా బెస్టు, బ్బకి ఏం అడగాలో తెలీక నోరు వెళ్ళబెట్టే రు'' అన్నాడు రాఘవ.

వాడు చెప్పినట్టే హేతువాద సంఘం వాళ్లు నోళ్ళు తెరుచుకుని నా ఇంటర్వ్యూ వి రు.

రాఘవే వాళ్ల తరపున కొన్ని ప్రశ్నలు వేసి రక్షిం చాడు. ''అశోకవనంలో సీతమ్మవారు కనబడక పోతే ఏమయ్యివుండేది?'' (రాములవారి ఉంగరం ఆయనకే దక్కేది అని జవాబు ఇచ్చా) ''నీ బలం నీకెందుకు తెలియదు?'' (ఎవరూ బిరుదులు ఇవ్వకపోవడం వల్ల) ''చూసి రమ్మంటే కాల్చి వచ్చేరేం?'' (ఓ చూపు చూడమన్నారనుకున్నా). ముఖ్యంగా నా మేకప్ చూసి వాళ్లు ఆదిరిపో యారు. ఆ క్రెడిటంతా అచలపతిదే. హీరోని మేక ప్‌మన్‌ని (అతనే కమల్‌హాసన్‌కి 'భామనే-సత్యభా మనే'లో స్త్రీ వేషం మేకప్ వేసేట్ట) బేరమాడి పట్టుకువచ్చాడు. ఒంటిమీద బొచ్చులేకుండా, ఎత్తుమూతి లేకుండా, తోక లేకుండా, ఒట్టి బని యన్, డ్రాయరు మీద ఆంజనేయుడి రూపాన్ని స్ఫురించేలా చేశాడు. ఎవర్నీ అడగక్కర్లేకుండానే ఫలానా హనుమంతుడిగారి అవతారం వీరే కివండీ అన్నట్టు తయారయింది వేషం. డాబా మీద వెలుగు తక్కువగా వుండడంతో నా వింతరూపం హేతువాద సంఘం వాళ్లకు భయం గొలిపిన ట్టుంది. మరీ దగ్గరకు వచ్చి పరీక్ష చేయబోతే దేవుడు శిక్షిస్తాడన్న భయం పట్టుకుంది వాళ్లకు.

నాస్తికులకు దేవుడంటే గౌరవం వుంటుంది కానీ భక్తులకు బొత్తిగా వుండదు. 'మనవాడే...' అన్నట్టు దగ్గరకు వచ్చేస్తారు. మీద పడి పట్టేసుకుం టారు. నాకు అదే గతి పట్టింది జై బజరంగ్‌బలీ దళం చేత. హేతువాద సంఘం వాళ్లు సంకటమో చను అవతారాన్ని సంకటాలపాలు చేస్తున్నారని వాళ్లకు కబురు అందిందిట. బిరబిరా వచ్చేశారు. చరచరా ట్యాంక్ ఎక్కేశారు. నేను టాంక్‌లోపల దూరేలోపునే చెరో రెక్కా పట్టుకున్నారు. కన్ను మూసి తెరిచేలోగా, నేను కారులో యూపీ భవన్ వైపు సాగిపోతున్నాను. రాబోయే యూపీ ఎలక్షన్ లలో నేనెంత బాగా పనికొస్తానన్నదానిపై బెట్లు కట్టుకుంటున్నారు. నా చేతిలో వాళ్ల పార్టీ జెండా పెట్టి వీధి వీధీ తిప్పేస్తే, ఓట్లన్నీ వాళ్లకేట. లంకాద హనం ప్రత్యక్షపురాణం షో ఏర్పాటు చేయడానికి తన పొలంలో గడ్డి యావత్తూ విరాళం ఇస్తానన్నా డొకడు. పల్లె ప్రజలకు బజరంగబలీ మీద గురి ఎక్కువ కాబట్టి త్వరలో రాబోయే పంచాయితీ ఎలక్షన్లలో నేను మరింతగా ఉపయోగపడతానన్న విషయం మీద ఏకాభిప్రాయం కుదిరింది కానీ అప్పటివరకూ నన్నెక్కడ బందీ చేసి పెట్టాలన్న దాని మీద కుదరలేదు. మా పిల్లలు ఆడుకోవడా నికి కావాలని ఒకడంటే, మా పిల్లలకు మరీ సరదా అని ఇంకోడు. నిర్ణయం పార్టీ హైకమాండుకే వది లేద్దామని ఒప్పందానికి వచ్చేలోగానే యూపీ భవన్‌కి వచ్చిపడ్డాం. పార్టీ పెద్దలకి విషయం నివేదిస్తూండ గానే ''తెలుగు హనుమంతుడు, తెలుగువాళ్ల సొత్తు'' అన్న నినాదంతో ఢిల్లీ తెలుగు సమాజం వాళ్లు వచ్చిపడ్డారు.

అందరికంటే ముందు అచలపతి వున్నాడు. రాఘవ మేమున్న హోటల్‌కి ఫోన్ చేసి జరిగింది చెప్పాడేమో. అప్పటికప్పుడు జనాల్ని పోగుచేసి వెంటబెట్టుకు వచ్చేశాడు అచలపతి. నాకు ఇక నిశ్చింత అనిపించింది. ఓ పక్క యూపీవాళ్లు, ఆంధ్రావాళ్లు నాపై గల హక్కుల గురించి తీవ్రంగా వాదించుకుంటున్నా కులాసాగా విన్నాను. తెలుగు వాళ్లు తమ వాదనకు వత్తాసుగా హేతువాద సంఘం వాళ్ల తీర్పుని ఉటంకించారు. ఆ సంఘం వాళ్లు నేను ఆంజనేయుడి అవతారాన్నో, కాదో గానీ తెలు గువాడిని మాత్రం అవునని తేల్చారట. నా ఇంగ్లీషు, హిందీలలో తెలుగు యాస కొట్టొచ్చి నట్టు కనబడిందిట.


## తల్లి పాత్రలు తగునా!

**సినిమాల్ హా, టీవీల్లోనూ ప్రాధాన్యతగల పాత్రల్లో నటించిన కిటూ గిద్వానీ అప్పుడ ల్లి పాత్రలు వేస్తుండడంతో బాలీవుడ్ జనాలు ఒకింత బాధ పడ్డారట. అందాల రాశి 'అభయ్' సినిమాలో కమల్‌హాసన్‌కి తల్లిగా నటించి . 'అభయ్' చిత్రం హిందీ వెర్షన్ ఆడియో ఆవిష్కరణ సభలో కిటూ హ్యారాలు ఒలకబోస్తూ మోడర్న్ డ్రెస్‌లో ప్రత్యక్షమయ్యేస రికి అంతా ఆ ్యంలో మునిగిపోయారు. ఇంత అందగత్తెకు అప్పుడే తల్లి పాత్రలు ఎందు అంటూ తెగ ఫీలయిపోయారట.**

**-శివానంద్**



ఆంధ్రతేజం మళ్ళీ ఓసారి వెలిగింది. నేను ఇంకో గంటసేపట్లో ఆంధ్రా అసోసియేషన్ బిల్డింగులో వెలిశాను. అప్పటికే అక్కడ పిల్లా, జెల్లా, ఆడా, మగా బోల్డుమంది పోగయ్యేరు- తప్పెట్లు, తాళాలతో సహా. నన్ను మధ్యన కూర్చోబెట్టుకుని అందరూ భజన చేయడం మొదలుపెట్టారు. చెవులు హోరెత్తి నేను అవస్థ పడుతూంటే కొంతమంది పిల్లలు నా చుట్టూ



**సాయికిరణ్ కోరిక**

మా నాన్నగారు నాకు పాట పాడితే... అ దే నాకు తృప్తి- అంటున్నాడు యువ హీరో సాయికిరణ్. మరి నిర్మాత ఒప్పుకుని ఆయనతో పాడించొద్దూ? కోరికలు అందరికీ వుంటాయి. వి తీరాలంటే టైం పడుతుందిగా. వెయిట్ అండ్ సీ.

చేరారు. ప్రశ్నలతో ''హ మాన్ అంకుల్, మీ తోక ఏది?'' (నడుస్తూం అడ్డొస్తోందని కలియుగావతారంలో దాన్ని లు చేసేశాను నాయనా) ''సూపర్‌మాన్ అంకు మీరు కారులో వచ్చేరేం, చక్కగా ఎగిరివచ్చే చ్చు కదా?'' (పెద్దవాణ్ణయిపోయాను కదా, రడం కష్టంగా వుంది. ఆకాశంలో ఇదివరకు లే ాఫిక్ సమస్య ఇప్పుడొచ్చి పడింది. విమానాలు తిరుగుతున్నాయి) కొంతమంది గడుసు పిల్ల ధైర్యం చేసి నా ఒళ్లు నిమిరి చూశారు. ఏమైనా మే వ్యవహారమా అని. అచలపతి పట్టుకొచ్చిన మే ాణ్ని మెచ్చుకుని తీరాలి. నా చర్మం మొత్తాన్ని నేచురల్‌గా కోతి చర్మంలా చేసేశాడు. అలా మరీ బొచ్చు కూడా పెట్టలేదు. అన్నట్టు లపతి ఎక్కడ?

భజన చేస్తున్న వాళ్లలో వున్నాడు. ని వస్తోందని సైగ చేశాను. అప్పటికే రాత్రి ఒం గంటయింది మరి. వీళ్లలోంచి ఎలా బయటపడతానో తర్వాత చూసుకోవచ్చు. ముందు నిద్రపోతే సగం సమస్యలు వాటంతటవే తీరుతాయన్న ఫిలాసఫీ నాది. అచలపతి గ్రహించాడు. లేచి నిలబడ్డాడు. ''మనం ఇక భజనలు ఆపి, విశ్రమించి, పొద్దున లేచాక సుప్రభాత సేవతో స్వామివారిని లేపుదాం'' అన్నాడు. కొంతమంది మహిళా భక్తులు ''ధొరక్క దొరికాడు దేవుడు. మేం పాడి తీరుతాం'' అని పట్టుబట్టారు. అచలపతి గుర్తుచేశాడు- మేనకాగాంధీ, అనులా ఊళ్లోనే వున్నారని. ఎవరైనా ఫోన్ చేస్తే వచ్చిపడిపోయి, ఆంజనేయుల అవతారాన్ని కిడ్నాప్ చేసి అడవుల్లో వదిలిపెట్టేస్తారని. దాంతో వాళ్లంతా చల్లబడ్డారు. అందరికీ తీర్థప్రసాదాలు అచలపతి ఆధ్వర్యంలోనే పంచబడ్డాయి. నాకు మాత్రం ప్రసాదం పెట్టే నాథుడు లేడు. నాకు అలా, అలా చేతుల్లో నివేదన చేసేసి వాళ్ల నోట్లోనే గుటుక్కున వేసేసుకున్నారు. అచలపతి కూడా పట్టించుకోలేదు. తనమాట వినకుండా ఈ జంజాటంలో చిక్కుకున్నందుకు వేస్తున్న శిక్షేమో అనుకుంటూ నిద్రలోకి జారుకున్నాను.

మెలకువ వచ్చేసరికి తెల్లవారుతోంది. హాల్లో లైట్లార్పేసి వున్నాయి. నా చుట్టూ జనం హాయిగా నిద్రపోతున్నారు. నేనెక్కడున్నానో తెలియలేదు. లేచి అయోమయంగానే బయటకు వచ్చి నిలబడ్డాను. ఆటో ఒకటి వచ్చి నిలబడింది. ఎక్కి మా హోటల్‌కి పోనియ్యమన్నాను. ఆటోవాడికి డబ్బులిచ్చి పంపమని రిసెప్షనిస్టుకి చెబుతూంటే వాడడిగేడు- ''ఏం సార్, జాగింగ్‌కి వెళ్లినప్పుడు పర్సు పట్టుకెళ్లడం మర్చిపోయారా?'' అని. ''ఊ'' అంటూ ఒంటిమీద చూసుకున్నా. లాగూ, బనీను మాత్రమే వున్నాయి. ఏం జరిగిందో ఆలోచించి నన్ను పగలగొట్టడం కంటే ఫాస్ట్‌గా బ్రేక్‌ఫాస్ట్ మెక్కేసి హాయిగా మంచం ఎక్కమంది నా బ్రెయిన్.

మిట్ట మధ్యాహ్నం నిద్రలేచాను, అచలపతి బెల్ కొట్టడంతో. అచలపతిని చూడగానే గుర్తుకు వచ్చాయి, నిన్నటి సంఘటనలు.

సూటిగా అడిగేశాను, ''నాకు ప్రసాదం పెట్టలేదేం?'' అని.

''పెట్టివుంటే మీరూ మత్తులో పడివుండేవారు కదా, సర్! తీర్థ ప్రసాదాల్లో మత్తుమందు కలపబట్టే కదా, అందరూ అలా పడి నిద్రపోయారు, మీరు చక్కగా బయటకు నడిచి వచ్చేశారు'' అన్నాడు అచలపతి తొణక్కుండా.

''బయటకు వచ్చేయడానికి ఆత్మవిశ్వాసం కావాలోయ్, పక్కవాళ్లు నిద్రపోవడం కాదు. నేను విచిత్రకోతిలా ఉన్నాను, బయటకు వస్తే అందరూ వింతగా చూస్తారు అని భయపడితే అలాగే వుండిపోయేవాణ్ని. ఎవరేమనుకుంటే నాకేం అని ధైర్యంగా వచ్చేసాను. ఎవడూ పట్టించుకోలేదు'' అని మందలించాను.

''అందరూ పట్టించుకోకపోవడానికి నా పొరబాటు కూడా కారణమే సర్. మీకు మేకప్ గురించి చెప్పేటప్పుడు ఒక ముఖ్యమైన విషయం చెప్పడం మర్చిపోయాను. భామనే, సత్యభామనే మేకప్‌మనే కదా మీకు వేసింది. ఎనిమిది గంటల తర్వాత ఆ మేకప్ ఆటోమేటిగ్గా పోతుందని చెప్పాడు. ఆ విషయం మీకు చెప్పడం మర్చిపోయాను...''

తక్షణం నా శరీరంకేసి చూసుకున్నాను. మామూలుగా వుంది. అందుకేనన్నమాట, నేను తప్పించుకురాగలిగాను. ఐదు నిమిషాలపాటు నేనేం మాట్లాడలేదు. తానెంత వారించినా చిక్కుల్లోకి దూకే యజమానిని కాపాడడానికి అతనెంత శ్రమించాడో, తలచుకుంటే నాకు కన్నీళ్లు వచ్చాయి. ఆ మేకప్ అలా రాలిపోయి వుండకపోతే నేనీపాటికి ఉత్తరప్రదేశ్ గ్రామాల్లో గంతులేస్తూ వుండాల్సి వచ్చేదేమో. అయినా అవేం కనబడనీయకుండా, గంభీరంగా ''సర్లే, ఈసారికి నీ తప్పుకాశాను. ఇంకెప్పుడూ మర్చిపోకు'' అనేశాను.

తెలుగువాణ్ని కదా! సాటి తెలుగువాణ్ని మెచ్చుకోవడమే? నెవర్!

